W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక







12-4-2026

వరంగల్




## ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు

మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల సందర్భంగా వరంగల్ నగరంలోని ములుగు రోడ్ వద్ద గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ప్రజాప్రతి ని ధులు, జిల్లా అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహాత్ బాజ్ పాయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొని మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

# డైనమిక్ కార్పొరేటర్ నరేంద్రకుమార్

## ప్రజాసేవలో 26 ఏళ్ల రాజకీయ ప్రస్థానం

ప్రజల మనిషిగా ప్రత్యేక గుర్తింపు

3 సార్లు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు

### నరేంద్ర సారథ్యంలో అభివృద్ధి పథంలో కాశిబుగ్గ



వరంగల్ పట్టణంలో కాశిబుగ్గ పేరు చెప్పగానే అందరికీ ఠక్కున గుర్తుకు వచ్చే పేరు కార్పొరేటర్ గుండేటి నరేంద్ర కుమార్. మూడుసార్లు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ చైర్మన్, అత్యంత సీనియర్ నాయకుడిగా పేరుమోసిన నరేంద్రకుమార్ డైనమిక్ కార్పొరేటర్ అంటే అతిశయోక్తి కాదు. 26 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలను, కష్టనష్టాలను చవిచూసిన ఆయన ప్రజలమనిషిగా ప్రత్యేక గుర్తింపు పొందాడు. ఉన్నత విద్యావంతుడైన ఆయన ఎక్కడా దర్పం ప్రదర్శించకుండా, సామాన్యుడిలా అందరితో కలిసిపోవడమే కాకుండా సమస్య ఏదైనా వెంటనే పరిష్కరిస్తారు. హామీ ఇచ్చారంటే పని జరిగేదాకా పట్టువదలరు. బాధితులకు ఆయనో భరోసా. అందుకే కాశిబుగ్గ లో ప్రతి ఒక్కరికీ ఆయనంటే అమితమైన ప్రేమ, సామాన్య కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసమస్యలను అర్థం చేసుకుంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న నాయకుడు గుండేటి నరేంద్రకుమార్.

మహా వరంగల్ బ్యూరో

05




## ఔషధ నియంత్రణే ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఔషధ నియం త్రణ పరిపాలన శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం మందుల నియంత్రణ నియంత్రణ వ్యవస్థ బలోపేతంపై అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తవాడలోని కెమిస్ట్ భవన్ వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ ర్యాలీ పోచమ్మ మైదానం కూడలి వరకు కొనసాగింది.




## ఫిర్యాదులు చేసిన పట్టించుకోని బల్దియా హాం..ఫట్

### దేశాయిపేట బల్దియా స్థలాలు

వరంగల్ దేశాయిపేట లోని 12..13 డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూములతో పాటు మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన స్థలాలు కూడా కబ్జాలకు గురవుతున్నాయి. కొందరు కబ్జాదారులు సర్వే నెంబర్లను మార్చి ఒక పట్టాతో మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన దాదాపు 100 నుండి 300 గజాల స్థలాలను ఆక్రమించి దర్జాగా కమర్షియల్‌తో పాటు నివాస గృహాలను నిర్మిస్తున్నారు.

# దేశాయిపేట బల్దియా స్థలాలు హాం..ఫట్

## ఫిర్యాదులు చేసిన పట్టించుకోని బల్దియా

### కబ్జాదారులకు సహకరిస్తున్న అధికారులు, స్థానిక నేతలు

**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ దేశాయిపేట లోని 12..13 డివిజన్ పరిధిలోని ప్రభుత్వ భూముల తో పాటు మున్సిపల్ కార్పొరేషన్ సంబంధించిన స్థలాలు కూడా కబ్జాలకు గురవుతున్నాయి. కొందరు కబ్జాదారులు సర్వే నెంబర్లను మార్చి ఒక పట్టా తో మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన దాదాపు 100 నుండి 300 గజాల స్థలాలను ఆక్రమించి దర్జాగా కమర్షియల్ తో పాటు నివాస గృహాలను నిర్మిస్తున్నారు. దేశాయి పేటలోని ప్రభుత్వ భూములు, సీలింగ్ భూములను కొంతమంది కబ్జాదారులు ప్రజాప్రతినిధులు, స్థానిక నేతలతో చేతులు కలిపి తప్పుడు పత్రాలను సృష్టించి పొంతన లేని సర్వే నెంబర్ల తో కోట్ల విలువ చేసే భూములను ఆక్రమించి ఇంటి నిర్మాణాలే కాక కమర్షియల్ భవనాలు, అపార్ట్మెంట్లు కూడా నిర్మించబడ్డాయని చివరికి ఎస్సీ భూములు కూడా కబ్జాలకు గురయ్యాయని స్థానిక పెద్దలు, ప్రజలు చెబుతున్నారు. ఈ భూ కబ్జాల పై గత కొంతకాలంగా రెవెన్యూ తో పాటు మున్సిపల్ అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన ఫలితం లేదని ఫిర్యాదు దారులు వాపోతున్నారు. దేశాయిపేట ప్రభుత్వ భూములు, ఎస్సీ భూములు కాపాడేందుకు బల్దియా, రెవిన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి ఫిర్యాదులు చేస్తూనే దేశాయిపేట గ్రామానికి చెందిన ఓ పెద్దమనిషి ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. ఇన్ని జరుగుతున్న సంబంధిత అధికారులు మాత్రం పర్యవేక్షణ లు, పరిశీలనలు, సర్వేలు వీటితోనే సంవత్సరాలు గడిచిపోయాయి. ఇదే ప్రాంతంలో పెండ్యాల మోహన్ రావు సోదరులు 20 గుంటల స్థలాన్ని మున్సిపల్ కార్పొరేషన్ కు దేశాయిపేట అభివృద్ధికి 20 గుంటల స్థలాన్ని విరాళంగా ఇచ్చారని ప్రస్తుతం ఆ స్థలం దాదాపు రెండు కోట్లకు పైగా విలువ చేసే ఈ భూమిని కబ్జాదారులు దర్జాగా కబ్జా చేశారని ఈ విషయం పై వరంగల్ మున్సిపల్ కమిషనర్ కు స్థానిక పెద్దలతో కలిసి బహుజన్ సమాజ్ పార్టీ నుండి వినతి పత్రాలు కూడా ఇవ్వడం జరిగిందని అయినా బల్దియా అధికారులు పట్టించుకోకపోగా కబ్జాదారులకు కొమ్ము కాస్తున్నారని బీఎస్పీ వరంగల్ జిల్లా ఇన్చార్జి జన్ను అనిల్ కుమార్ ఆరోపిస్తున్నారు. దేశాయిపేట లో 308 సర్వే నెంబర్ భూమిలో 60 గజాల పట్ట చూపెడుతూ 326 సర్వే నెంబర్ లోని మున్సిపల్ కార్పొరేషన్ స్థలంలో 324 గజాలు కబ్జా చేస్తున్న పొగాకు రామకృష్ణ పై ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినా ఇంతవరకు





చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. ఈ కబ్జాల పై నెలలుగా ఫిర్యాదుదారులు ఫిర్యాదులు చేస్తూనే ఉన్నారు. కబ్జాదారులు దర్జాగా ఇళ్ల నిర్మాణాలు చేస్తూనే ఉన్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసిన తర్వాత ఉన్నత అధికారుల ఆదేశాలతో బల్దియా ఉద్యోగులు సిబ్బంది ఆ స్థలాల వద్దకు రాగానే అధికార పార్టీ నాయకుల నుండి ఫోన్లు వస్తాయి ఇంకేముంది వచ్చామా.. చూసామా.. పోయామా..! అన్నట్టుగా ఉంది అధికారుల తీరు. ఈ అంశంపై స్థానికులు కబ్జాదారుల పై గతంలో జిల్లా కలెక్టర్ కు మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని జిల్లా ఇన్చార్జ్ అనిల్ కుమార్ తో పాటు స్థానిక పెద్దలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ కబ్జాలకు కబ్జాదారులకు మున్సిపల్ అధికారులు, రెవిన్యూ అధికారులు కాపాల కాస్తున్నారని స్థానికంగా విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇప్పటికైనా బల్దియా కమిషనర్, అధికారులు స్పందించి మున్సిపల్ స్థలాన్ని కాపాడాలని ఇకనైనా కబ్జాదిదారుల పై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగిద్దాం

**బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు**



**మహా వరంగల్ బ్యూరో:** మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా శనివారం బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని దేశాయిపేట ప్రాంతంలో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త, విద్యావేత్త సామాజిక విప్లవకారుడు అని సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి, సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తుందని ఆ మహానుభావుని ఆశయాలను మనందరం ముందుకు తీసుకువెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సిద్ధం నరేష్, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ తాబేటి వెంకట్ గౌడ్, జిల్లా,స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తల తో పాటు అభిమానులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.



## ఎంపీ వేం నరేందర్ రెడ్డిని కలిసిన టీఎస్ జేయూ నేతలు

**మహా వరంగల్ బ్యూరో:** రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన నివాసంలో టీఎస్ జేయూ రాష్ట్ర అధ్యక్షుడు నారగౌని పురుషోత్తం గౌడ్, ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ తో పాటు యూనియన్ నాయకులు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను విన్న ఆయన పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వేం నరేందర్ రెడ్డిని కలిసిన వారిలో టీఎస్జేయూ నేతలు మెరుగు చంద్రమోహన్, పాపాని నాగరాజు, ముత్యం ముఖేష్, అశోక్, ఈద శ్రీనాథ్ , ఉప్పలంచి నరేందర్, పోచంపల్లి రజిత, తదితరులు ఉన్నారు.

FOLLOW: @ANNTELUGU
12-4-2026
WWW. EPAPER.MAHAADAILY.COM
వరంగల్
మహా పత్రిక
ANN తెలుగు

# ఘనంగా పూలే జయంతి ఉత్సవాలు

## నివాళులర్పించిన వరంగల్ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కలెక్టర్లు







**మహా వరంగల్ బ్యూరో:** మహాత్మా జ్యోతిరావు పూలే 200వ జయంతి ఉత్సవాల సందర్భంగా వరంగల్ నగరంలోని ములుగు రోడ్ వద్ద గల మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి ప్రజాప్రతి ని ధులు, జిల్లా అధికారులు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి వరంగల్, హనుమకొండ జిల్లా కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహాత్ బాజ్ పాయి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్ తదితరులు పాల్గొని మహాత్మా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ప్రజాప్రతినిధులు మహాత్మా జ్యోతిరావు పూలే సేవలను స్మరించుకుంటూ, ఆయన సమాజ సంస్కరణల కోసం చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. సమానత్వం, విద్యా విస్తరణ, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన పోరా టం నేటి తరానికి మార్గదర్శకం అని తెలిపారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబ డి పనిచేస్తోందని, మహాత్మా పూలే ఆశయాలను సాధించేందుకు పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం వరంగల్ హనుమకొండ కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, చాహాత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప విద్యావేత్త సంఘసంస్కర్త సామాజిక విప్లవకారుడు అని ఆయన మహిళా విద్య తో పాటు కుల నిర్మూలన, అంటరానితనం పై పోరాటంలో ఆయన మార్గదర్శి అని సత్యశోధక్ సమాజ్ ను స్థాపించి దోపిడీకి గురైన ప్రజల హక్కుల కోసం లింగ సమానత్వం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప మానవతావాది అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ, వరంగల్ జిల్లాల ఆదనవు కలెక్టర్లు రవి, వై వి గణేష్, సంధ్యారాణి, డిబిసిడివోలు పుష్పలత, నర్సింహ, జిల్లా అధికారులు, బిసి సంఘాల ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఔషధ నియంత్రణే ప్రజల ఆరోగ్యానికి రక్షణ కవచం

## ఔషధాల నియంత్రణ పై అవగాహన ర్యాలీ.. ప్రారంభించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**మహా వరంగల్ బ్యూరో:** ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఔషధ నియంత్రణ పరిపాలన శాఖ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో శనివారం మందుల నియంత్రణ నియంత్రణ వ్యవస్థ బలోపేతంపై అవగాహన దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కొత్తవాడలోని కెమిస్ట్ భవన్ వద్ద జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు.ఈ ర్యాలీ పోచమ్మ మైదానం కూడలి వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది, ఔషధ విక్రేతలు ప్లే కార్డులు చేతబూని మందులు వద్దు - జీవితం ముద్దు", "డాక్టర్ సలహాతోనే మందులు వాడండి", "లైసెన్స్ ఉన్న మెడికల్ షాపుల నుంచే మందులు కొనాలి", "నకిలీ మందులను అరికట్టాలి" వంటి నినాదాలు చేస్తూ ప్రజల్లో అవగాహన కల్పించారు.






ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నాణ్యమైన మందుల వినియోగం కీలకమని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీసే విధంగా అనుమతి లేకుండా మందుల విక్రయం, నకిలీ మందుల తయారీ అలాగే పంపిణీ పై కఠిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా వైద్యుల సూచనల మేరకు మాత్రమే మందులు వినియోగించాలని సూచించారు. అలాగే నకిలీ మందుల పై ఎలాంటి సమాచారం ఉన్నా ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ 1800 599 6969కు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమ, జిల్లా ఔషధ నియంత్రణ శాఖ అధికారులు, జిల్లా అధికారులు,వైద్యులు, ఫార్మసిస్టులు, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఔషధ విక్రేతలు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు పుస్తెల తాడును లాక్కెళ్లిన అఘాంతకుడు

## కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు



**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ నగరంలోని మట్టెవాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామన్నపేట 10 04 2026 తేదీ రాత్రి గొలుసు చోరీ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. రామన్నపేట లో నివసిస్తున్న నార్ల గిరి నీలమ్మ (65 సంవత్సరాలు) అనే వృద్ధ మహిళ, సాయంత్రం సమయంలో తన తల్లికి మందులు తీసుకురావడానికి ఇంటి నుండి బయలుదేరి, రాత్రి సుమారు 8 00 గంటల సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా గుర్తుతెలియని వ్యక్తి ఆమెను వెనుక నుండి అనుసరిస్తూ వచ్చి, ఇంటి వద్దకు చేరుకున్న వెంటనే ఆమె మెడలో ఉన్న సుమారు 2 తులాల బంగారు పుస్తెల తాడును అకస్మాత్తుగా లాక్కుని పరారయ్యాడు. ఈ ఘటనలో బాధితురాలు కింద పడిపోగా, ఆమె కేకలు వేయడంతో స్థానికులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అయితే అప్పటికే నిందితుడు అక్కడి నుండి తప్పించుకున్నాడు. ఈ ఘటనను సమీపంలో నివసించే ఒక మహిళ (బేబీ) ప్రత్యక్షంగా గమనించినట్లు సమాచారం. దొంగిలించబడిన బంగారు గొలుసు విలువ సుమారు రూ. 1,50,000 గా అంచనా వేయబడింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ దృశ్యాలను పరిశీలిస్తూ, నిందితుడిని త్వరలో పట్టుకునే దిశగా చర్యలు కొనసాగిస్తున్నట్లు మట్టెవాడ ఇన్స్పెక్టర్ ఎన్ కరుణాకర్ రావు తెలిపారు.

# ఎంజీఎం ఆసుపత్రిలో డీ-అడిక్షన్ సెంటర్ పరిశీలన

**మహా వరంగల్ బ్యూరో:** ప్రగతి ప్రణాళికలో భాగంగా శని వారం వరంగల్ లోని ఎంజీఎం ఆసుపత్రి లో ఏర్పాటు చేసిన డీ–అడిక్షన్ సెంటర్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ సంయుక్తంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలు, పునరావాస కార్యక్రమాలు, రోగులకు అందిస్తున్న సౌకర్యాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే, డీ–అడిక్షన్ సెంటర్ సేవలను మరింత మెరుగుపరచాలని, బాధితులకు సమగ్ర సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సంబంధిత అధికారులను ఆదేశించారు. నర్సింగ్ స్టాఫ్ కి నిర్వహించిన స్పోర్ట్స్ అండ్ గేమ్ ఎస్సే రైటింగ్ కాంపిటీషన్స్ లో గెలుపొందిన వారికి ప్రముఖుల చేతుల మీదుగా ప్రైస్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంజిఎం సూపర్డెంట్ హరిచంద్ర రెడ్డి, హనుమకొండ డిఎం అండ్ హెచ్ అప్పయ్య, నర్సింగ్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ సంధ్యారాణి, సైకియాట్రిస్ట్ డాక్టర్ మురలీకృష్ణ, డాక్టర్ అశ్విన్ , హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.








మహా పత్రిక

# డైనమిక్ కార్పొరేటర్... గుండేటి నరేంద్రకుమార్





**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్ పట్టణంలో కాశిబుగ్గ పేరు చెప్పగానే అందరికీ ఠక్కున గుర్తుకు వచ్చే పేరు కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్. మూడుసార్లు కార్పొరేటర్, స్టాండింగ్ కమిటీ చైర్మన్, అత్యంత సీనియర్ నాయకుడిగా పేరుమోసిన నరేంద్రకుమార్ డైనమిక్ కార్పొరేటర్ అంటే అతిశయోక్తి కాదు. 26 ఏళ్ల తన రాజకీయ ప్రస్థానంలో ఎన్నో ఎత్తుపల్లాలను, కష్టనష్టాలను చవిచూసిన ఆయన ప్రజలమనిషిగా ప్రత్యేక గుర్తింపు పొందాడు. ఉన్నత విద్యావంతుడైన ఆయన ఎక్కడా దర్పం ప్రదర్శించకుండా, సామాన్యుడి లా అందరితో కలిసిపోవడమే కాకుండా సమస్య ఏదైనా వెంటనే పరిష్కరిస్తారు. హామీ ఇచ్చారంటే పని జరిగేదాకా పట్టువదలరు. బాధితులకు ఆయనో భరోసా. అందుకే కాశిబుగ్గ లో ప్రతి ఒక్కరికీ ఆయనంటే అమితమైన ప్రేమ, సామాన్య కుటుంబం నుంచి రాజకీయాల్లోకి వచ్చి ప్రజాసమస్యలను అర్థం చేసుకుంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న నాయకుడు గుండేటి నరేంద్రకుమార్.

## 26 ఏళ్ల రాజకీయ ప్రస్థానం...

2000 సంవత్సరం వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గుండేటి నరేంద్రకుమార్ తెలుగుదేశం పార్టీ నుంచి కార్పొరేటర్ గా ఎన్నికై రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2003వ సంవత్సరంలో స్టాండింగ్ కమిటీ చైర్మన్ హోదాతో నలుగురు కార్పొరేటర్లతో టీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. 2005లో టీఆర్ఎస్ పార్టీ నుంచి కార్పొరేటర్‌గా ఎన్నికయ్యారు. 2005 నుంచి 2010 వరకు టీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్‌గా ప్రజాసమస్యలపై గళం వినిపించారు. 2010 నుంచి 2020 వరకు టీఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా విశేష సేవలందించారు. 2020 ఆజాంజాహి మిల్ ఎన్‌టీసీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన కేసీఆర్ బహిరంగ సభ ఏర్పాట్లలో కీలకపాత్ర పోషించారు. 2020లో జరిగిన ములుగు, గోవిందరావుపేట, జెడ్పీటీసీ ఎన్నికలు, జిల్లా పరిషత్ ఎన్నికల్లో కీలకంగా వ్యవహరించారు. మహబూబాబాద్, డీసీసీబీ ఎన్నికల్లో కీలకపాత్ర నిర్వహించారు. గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో 5వ డివిజన్ కార్పొరేటర్ గెలుపు లో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం కాశిబుగ్గ 20వ డివిజన్ కార్పొరేటర్ గా విధులు నిర్వహిస్తున్నారు.

## కరోనా లాక్‌డౌన్‌లో సేవా కార్యక్రమాలు.....

కుడిచేత్తో చేసిన దానం ఎడమచేతికి తెలియకూడదనేది నరేంద్రకుమార్ ఉద్దేశం. పద్మశాలి కమ్యూనిటీ అధ్యక్షులుగా, రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, పలు పరపతి సంఘాలకు అధ్యక్షులుగా, గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పద్మశాలి గౌరవ అధ్యక్షులుగా, కాశిబుగ్గ వర్తకసంఘం గౌరవసలహాదారుడిగా అనేక సేవా, ఆధ్యాత్మిక, దసరా ఉత్సవ కార్యక్రమాలు ముందుండి నిర్వహించారు. కరోనా మహమ్మారితో ప్రపంచమంతా వణికిపోతూ లాక్‌డౌన్, రెడ్, బఫర్ జోన్లతో భయపడుతుంటే, ఆపద సమయంలో ఆపన్నహస్తం అందించారు. లాక్‌డౌన్ సమయంలో 45 రోజులు మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బందికి, పోలీస్ సిబ్బంది, ఆశావర్కర్స్ కు, ప్రతి నిత్యం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

## అభివృద్ధి పథంలో 20 వ డివిజన్

కాశిబుగ్గ డివిజన్ అభివృద్ధికి గుండేటి నరేంద్ర కుమార్ విశేషకృషి చేశారు. డివిజన్‌లో మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారు. డ్రైనేజీ, రోడ్లు, తాగునీటి సరఫరా, వీధి దీపాల ఏర్పాటువంటి పనులను వేగవంతం చేశారు. అలాగే పేదలకు ఇళ్ల పథకాలు, వృద్ధాప్య పెన్షన్లు, ఆరోగ్య సేవలు అందించడంలో ముం దుండి సహాయం చేశారు. కరోనా కష్టకాలంలో ప్రజలకు ఆహారం, మందులు అందిస్తూ సేవాభావాన్ని చాటుకున్నారు. ప్రజలతో నిత్యం అందుబాటులో ఉండే నాయకుడిగా, సమస్యల పరిష్కారంలో వెంటనే స్పందించే ప్రజాప్రతినిధిగా గుండేటి నరేంద్రకుమార్ గుర్తింపు పొందారు. 20 వ డివిజన్ ను ఆదర్శ డివిజన్ గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా శ్రమిస్తున్నారు.

## నగర మేయర్ అయితే...?

డివిజన్‌ను ఇంతలా చేసిన నరేంద్రకుమార్ నగర మేయర్ అయితే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాడని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. అంతేకాకుండా పేదవాడి గుండె చప్పడుగా... పేదల ఆశజ్యోతిగా ఇప్పటికే ఆయనకు పేరుంది. అలాటిది ఆయనే మేయర్ అయితే మేయర్ పీఠానికి వన్నె తీసుకురావడమే కాకుండా నూతన ఒరవడి సృష్టిస్తారని, అభివృద్ధికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తారని నగర ప్రజలు భావిస్తున్నారు.

